ప్రజాశక్తి

మంగళవారం 23 మే 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

క్యూఆర్ కోడ్‌కు అడ్డంకులు

గుంటూరు నగరంలో అనధికార హోర్డింగ్‌లపై మళ్లీ వివాదం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో హోర్డింగుల క్రమబద్ధీకరణపై అధికారులు దృష్టి సారించారు. అనధికార హోర్డింగ్‌లను నియంత్రించేందుకు ప్రతి హోర్డింగ్‌కు క్యూఆర్ కోడ్, నేమ్‌ప్లేట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందుకోసం గుంటూరులోని గుణ టెక్నాలజీస్‌కు కాంట్రాక్టును అప్పగించారు.

గుంటూరు నగరంలో అధికంగా 1350 హోర్డింగ్స్ ఉన్నట్లు గుర్తించారు. అనధికారికంగా ఏడు నుంచి 8 వేల వరకు ఉంటాయని అంచనా వేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో అధికార హోర్డింగులు కొనసాగుతున్నాయనే విమర్శలున్నాయి. వీటి నియంత్రణకు ఐదేళ్లుగా చేస్తున్న కసరత్తు కొలిక్కి రాలేదు. హోర్డింగ్‌ల ద్వారా రూ.8 నుంచి రూ.10 కోట్ల వరకు ఆదాయం వస్తుందని గత కమిషనర్ శ్రీకేష్ లత్కర్ అంచనా వేయగా ఇప్పటి వరకు ఆ దిశగా అడుగులు వేయలేదు. రెండేళ్లుగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రతిసారీ ఈ అంశంపై చర్చిస్తున్నారు. అనధికారిక హోర్డింగ్‌లను తొలగించాలని కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్‌తో సహా ప్రజా ప్రతినిధులు చెబుతూ వస్తున్నారు. అయితే ఎవరికి వారు వీటిని తొలగించకుండా అధికారులపై వత్తిడి తెస్తున్నారు.

గతేడాది చివరిలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో హోర్డింగ్‌ల నిర్ధారణకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ చేకూరి కీర్తి ప్రకటించారు. ఈ మేరకు టెండర్లు పిలిచారు. గత నెలలో టెండరు ఖరారైంది. ఈనెల ఒకటో తేదీ నుంచి హోర్డింగ్‌లకు క్యూ ఆర్ కోడ్, నేమ్ ప్లేట్స్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 400 బోర్డులకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, ఆగస్టు నాటికి పూర్తవుతుందని అధికారులు తెలిపారు.

అయితే అనధికారిక హోర్డింగ్‌లను తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్న వారు క్యూ ఆర్ కోడ్ ప్రక్రియను ముందుకు సాగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది. దీనిపై నగర పాలక సంస్థలోని ప్రముఖుల అండతో అనధికార హోర్డింగ్‌లకు కొంత మంది అధికారులు కూడా మద్దతు పలుకుతున్నారని ప్రచారమవుతోంది. మొత్తం హోర్డింగ్‌లకు ఫీజులు వసూలుపై ఇంత వరకు అధికారుల వద్ద స్పష్టత లేదు. అనధికారిక హోర్డింగ్ నిర్వాహకుల నుండి కొంత మంది రాజకీయ నాయకులు వ్యక్తిగతంగా సొమ్ము తీసుకుంటూ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారిక హోర్డింగ్‌ల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన తరువాత అనధికారిక హోర్డింగ్‌ల అంశంపై నిర్ణయం ఉంటుందని కార్పొరేషన్ అధికారి ఒకరు తెలిపారు.

ధర్నాలో మాట్లాడుతున్న శివనాగరాణి

ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ శివనాగరాణి
- కలెక్టరేట్ వద్ద ధర్నా - స్పందనలో జెసికి వినతి

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలని, కూలీలకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉపాధి హామీకి నిధులు పెంచాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ వంకాయలపాటి శివనాగరాణి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని, దానిలో భాగమే బడ్జెట్‌లో రూ.30 వేల కోట్ల కుదింపని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులకు రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈ వేసవిలో 45 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, అయినా పని ద్రేశాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టెంట్లు వంటి కనీస సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కేంద్రం పేదల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల రూపాయలు సబ్సిడీకి అందిస్తున్నారని పేదలకు మాత్రం మొండి చేయి చూపుతున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించకపోతే రాష్ట్రవ్యాప్తంగా

▶ 2లో

కాటాలను పరిశీలిస్తున్న అధికారులు

బంగారం షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని పలు బంగారం దుకాణాల్లో లీగల్ మెట్రాలజీ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 8 దుకాణాల్లోని కాటాలను పరిశీలించి అవి సరిగా లేవని నిర్ధారణ కావడంతో కేసులు నమోదు చేసినట్లు లీగల్ మెట్రాలజీ నర్సరావుపేట జిల్లా సహాయ నియంత్రకులు ఎన్.అల్లూరయ్య తెలిపారు. తనిఖీల్లో సునీల్‌కుమార్ (గుంటూరు), జాన్‌సైదా (సత్తెనపల్లి), శివశంకర్ (నర్సరావుపేట) పాల్గొన్నారు.

సిపిఎం నేత సాంబశివరావు కన్నుమూత

- అరుణాంజలి అర్పించిన నాయకులు, కార్యకర్తలు
- కుటుంబ సభ్యులూ ఉద్యమ బాటలోనే ..
- తుమ్మపూడిలో నేడు అంత్యక్రియలు

5 లో

ఎసిబి వలలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్

రూ.5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వెంకటేశ్వరరావు

లంచం తీసుకుంటున్న దేవాదాయ, ధర్మాదాయ శాఖ గుంటూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటేశ్వరరావును ఎసిబి అధికారులు వలపన్ని సోమవారం పట్టుకున్నారు. ఎసిబి డిఎస్‌పి ప్రతాప్ కథనం ప్రకారం.. మేడికొండూరు మండలం సిరిపురంలో చెపరాల సూర్యప్రకాష్‌రావు అనే వృద్ధుడు శ్రీసీతారామ దేవాలయం ట్రస్టుకు 55 ఎకరాలను దేవస్థాన కైంకర్యాల కోసం దానం చేశారు. అయితే సూర్యప్రకాశరావు మీద స్థానిక గ్రామస్తులు దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావును విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. విచారణలో భాగంగా సూర్యప్రకాశరావును కలిసిన సందర్భంలో గత

▶ 2లో

బ్రిజ్‌భూషణ్‌చరణ్‌సింగ్‌ను అరెస్ట్ చేయాలి

కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపీ అయిన బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, ఆ పదవి నుంచి తొలగించాలని ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం స్పందనలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ మాట్లాడుతూ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నెల రోజుల నుండి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు ఆందోళన చేస్తుంటే, వారిని అడ్డుకోవటానికి బ్రిజ్‌భూషణ్‌సింగ్ అనుచరులు బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ కరెంటు సరఫరా, తాగునీటి సౌకర్యం

▶ 2లో

తుది దశకు ఇళ్ల లేఅవుట్ల అభివృద్ధి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ప్లాట్లకు నంబర్లు వేస్తున్న సిబ్బంది

రాజధాని అమరావతి ప్రాంతంలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ నేపథ్యంలో పాట్ల అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1402.58 ఎకరాల్లోని 25 లే అవుట్లను అభివృద్ధి చేశామని, నిడమర్రు, కృష్ణాయపాలెం, నవులూరు, ఐనవోలు, మందడం, కురగల్లు, యర్రబాలెం, పిచ్చుకలపాలెం, బోరుపాలెం, నెక్కల్లు, అనంతవరం ప్రాంతాల్లో 51,392 ప్లాట్లను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వీటికి పట్టాలను లబ్ధిదార్లకు ఈ నెల 26న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పంపిణీ చేస్తారని, ఇందుకుగాను ఏర్పాట్లను తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. లే అవుట్లలో అంతర్గత రవాణా వ్యవస్థకు అనుగుణంగా 76.28 కిలో మీటర్ల గ్రావెల్ రహదార్లు

▶ 2లో

టిడిపిలో చేరిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కొయ్యగూర మహాలక్ష్మి, ఆమె భర్త నాగమల్లేశ్వరరావు సోమవారం టిడిపిలో చేరారు. లోకేష్ పాదయాత్ర జరుగుతున్న నంద్యాల జిల్లా ఆల్లగడ్డ నియోజకవర్గ దొర్నిపాడు క్యాంపు వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపి కండువా కప్పుకుని పార్టీలో చేరారు. వీరితో పాటు వైసిపికి చెందిన తాడేపల్లి శివాలయం ట్రస్టు బోర్డు మెంబర్ పుల్లగొర్ల కుమారి, నారాయణ, సిపిఐకి చెందిన వజ్రబాబు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి డి.దాసు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణ పాల్గొన్నారు. తాడేపల్లి మున్సిపల్ ప్రథమ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన మహాలక్ష్మి మాజీ ఎంపిపి దొంతిరెడ్డి వేమారెడ్డి వర్గీయులుగా పని చేశారు.

ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-తెనాలి

వార్డు వాలంటీర్లుగా ఉత్తమ సేవలందించిన వారికి నగదు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. పట్టణంలో ఒకటి నుంచి 12 వార్డులలోగల 15 సచివాలయాల్లో వాలంటీర్ల అభినందన, పురస్కారాల ప్రధానోత్సవం సోమవారం జరిగింది. పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాంటివారన్నారు. పట్టణంలో మొత్తం 40 వార్డులకు గాను 835 మంది వార్డు వాలంటీర్లు పనిచేస్తుండగా, వారి సేవలను బట్టి సేవామిత్ర, సేవావజ్ర, సేవారత్న పురస్కారాలకు ఎంపిక చేశామన్నారు. సేవా వజ్ర పురస్కారాలకు ఇరువురు ఎంపిక కాగా ఒకొక్కరికి రూ.30వేలు నగదు, అలాగే సేవారత్నకు 8 మంది ఎంపిక కాగా, వారికి రూ.20వేలు నగదు, సేవామిత్రకు 825 మంది ఎంపిక కాగా వారికి రూ.10వేల చొప్పున నగదు, అందరికీ ప్రశంసాపత్రాలను ప్రాధాన్యతా క్రమంలో అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం, కమిషనర్ ఎం.జస్వంతరావు, వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, నాయకులు మన్నవ ప్రభాకర్, కావేటి నిర్మల, బూరెల దుర్గాప్రసాద్, కఠారి హరీష్, అక్కిదాసు కిరణ్‌కుమార్, టి.రామయ్య, ఎస్‌కె దుబాయ్ బాబు, కొమ్ము రాయల్, సచివాలయాల అడ్మిన్‌లు పాల్గొన్నారు.

జీవ వైవిధ్యం ద్వారానే సుస్థిర అభివృద్ధి

ప్రజాశక్తి-పెదనందిపాడు

జీవ వైవిధ్యం ద్వారానే సుస్థిర అభివద్ధి సాధ్యమని, ప్రకతి వనరుల పరిరక్షణ ద్వారా సుస్థిర అభివద్ధిని సాధించాలన్న లక్ష్యంతో ప్రతి ఏటా మే 22న అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు. ఈరోజు శాఖా గ్రంధాలయం, పెదనందిపాడు నందు అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని గ్రంధాలయ నిర్వాహకురాలు పి సుభాషిని అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడుతూ మానవాళి సహా వన్యప్రాణులు, వక్షాలు, కీటకాలు, జలచరాలు, సూక్ష్మ క్రిములు తదితర ప్రకతిలోని జీవరాశులన్నీ జీవ వైవిధ్యం పరిధిలోకి వస్తాయని తెలిపారు. ప్రకతి సమతుల్యతతో పాటు ఆహార భద్రత, పేదరిక నిర్మూలన, సుస్థిర జీవనోపాధులు వంటివి జీవవైవిధ్య పరిరక్షణతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. వనరుల వినియోగంలో పొదుపు పాటిస్తేనే ప్రకతి వ్యవస్థలను, జీవజాలం ఉనికిని కాపాడుకోగలుగుతామని తెలిపారు. జీవవైవిధ్యానికి కీలకమైన వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కషి చేయాలని కోరారు. జీవవైవిధ్యం పట్ల అవగాహన పెంచుకొని ప్రకతిని పరిరక్షించుకొనే బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు జీవవైవిధ్య పరిరక్షణకు నడుం బిగించే దిశగా ప్రజల్లో చైతన్యం రేకెత్తించే విధంగా తగిన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు.

ఐసిడిఎస్ అధికారి చేతివాటం

నెలకు లక్షల్లో మామూలు వసూళ్లు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి చేతివాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెలకు లక్షల్లో మామూళ్లు వసూలు చేసి ఇవ్వాలని హుకుం జారీ చేస్తున్నారు. ఇవ్వని వారిపై వేధింపులకు పాల్పడుతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో మంగళగిరి, తాడేపల్లి, పెనుమాక, వడ్డేశ్వరం, నవులూరు, పెదవడ్లపూడి, నంబూరు, పెదకాకాని సెక్టార్లు ఉన్నాయి. ఈ సెక్టార్లకు సంబంధించి 230 సెంటర్లు పని చేస్తున్నాయి. ఇందులో సుమారు వెయ్యి మంది పని చేస్తున్నారు. ఇందులో సుమారు 470 మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పని చేస్తున్నారు. పిల్లలను బడికి రప్పించడంతో పాటు పౌష్టికాహారం అందించడం వీరి పని. ముఖ్యంగా పేదల పేటల్లో పిల్లలను బడికి పంపించాలని తల్లిదండ్రులను చైతన్యం చేస్తున్న అంగన్‌వాడీలకు గత మూడు మాసాల నుంచి జీతాలు లేవు. అయినా అప్పులు తెచ్చి పిల్లలు ఇబ్బందుల పడకూడదని అప్పులు తెచ్చి పౌష్టికాహారం అందిస్తున్నారు. ప్రతి సెంటర్ నుంచి నెలనెలా రూ.500 చెల్లించాలని సిడిపిఒ ఎసిడిపిఒ ద్వారా వసూళ్లకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. ఇప్పటికే తొమ్మిది సెక్టార్లకు సంబంధించి ఐదు సెక్టార్ల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. సిడిపిఒ, ఎసిడిపిఒ ఇద్దరూ కలిసి సూపర్‌వైజర్ల మీద ఒత్తిడి తీసుకొచ్చి వసూళ్లకు పాల్పడుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇవ్వని వారిపై ఎసిడిపిఒ ద్వారా వేధింపులకు గురి చేస్తున్నారు. సెలవులు ఉన్నా కూడా పని చేయాలని ఆదేశిస్తున్నారు. ప్రస్తుతం మంగళగిరి సిడిపిఒగా పని చేస్తున్న అధికారి గతంలో చిలకలూరిపేట నాదెండ్ల మండలంలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ విషయం మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు దృష్టికి వెళ్లడంతో ఆయన తీవ్రంగా మందలించినట్లు తెలిసింది.

ఆయినా ఆమె తీరు మారలేదని విమర్శలు వస్తున్నాయి. ఎసిడిపిఒ కూడా గతంలో బాలకిశోరం సంస్థలో పని చేసి సస్పెండ్ అయినట్లు తెలుస్తుంది. అంగన్‌వాడీ విధులు, బాధ్యతల పట్ల ఎసిడిపిఒకు అవగాహన లేదని చెబుతున్నారు. టీచర్లను, ఆయాలను వేధింపులకు గురిచేస్తున్నా తనను ఏమీ చేయలేరనే సమాధానం వస్తుంది. సూపర్‌వైజర్లను కూడా వేధిస్తున్నారనే విమర్శలు ఆమెపై ఉన్నాయి. సెలవుల్లో ఉన్నా కూడా ఫొటోలు తీసి పెట్టాలని టీచర్లను, ఆయాలను వేధించడం పట్ల ఆమె మానసిన పరిస్థితిపై కూడా సంబంధిత సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డబ్బులు వసూలు చేయాల్సిన అవసరం నాకు లేదు

ఈ విషయమై మంగళగిరి ఐసిడిసిఎస్ ప్రాజెక్టు అధికారి సులోచనను ప్రజాశక్తి వివరణ కోరింది. దీనిపై ఆమె స్పందిస్తూ తనకు డబ్బులు అడగాల్సిన అవసరంలేదని చెప్పారు. తాను ఎవరినీ డబ్బులు అడగలేదని, అడగమని చెప్పలేదని చెప్పారు.

10 నిమిషాల టూరుకు 5 గంటల మళ్లింపు

నేడు సిఎం పర్యటనకు పోలీసుల ఆంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎమ్మెల్యే మద్దాలి గిరి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు సిఎం జగన్ మంగళవారం గుంటూరు రానున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అతిగా ఆంక్షలు విధించారు. పది నిమిషాల సిఎం పర్యటనకు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఐదు గంటల పాటు ట్రాఫిక్ మళ్లిస్తున్నారు. ఈమేరకు జిల్లా ఎస్‌పి ఆదేశాలు ఇచ్చారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిటి రోడ్డులోని

టుబాకో బోర్డ్ దగ్గరున్న మెడికల్ క్లబ్ నుండి కలెక్టరేట్ రోడ్ లో వెళ్ళే అన్ని వెహికల్స్ మస్తాన్ దర్గా, ఎత్తురోడ్ సెంటర్ రోడ్ వైపు మళ్లించారు. జిటి రోడ్డులోని ఎల్‌ఈఎఫ్ చర్చి ఎదురుగా ఐటిసి నుంచి

నుండి నగరంపాలెం పోలిస్ స్టేషన్,ఎస్‌బిఐ జంక్షన్ వైపు వెళ్ళు వెహికల్స్ అన్నియు మస్తాన్ దర్గా, ఎత్తురోడ్ సెంటర్ రోడ్ వైపు మళ్లించారు. నగరంపాలెం జంక్షన్ నుండి కంకరగుంట బ్రిడ్జి వైపు వెళ్ళు అన్ని వెహికల్స్ మెడికల్ కాలేజి రోడ్ వైపునకు మళ్లించారు. ఏటి అగ్రహారం, కంకరగుంట వైపు నుండి కలెక్టరేట్ ఎదురు రోడ్ కు వచ్చు వెహికల్స్ అన్నియు కంకరగుంట బ్రిడ్జ్ అండర్ పాస్ గుండా పట్టాభిపురం వైపు ట్రాఫిక్ డైవర్ట్ చేశారు. కలెక్టరేట్ నుండి కంకరగుంట బ్రిడ్జ్ మీదుగా పట్టాభిపురం వైపు వెళ్ళు ఎలాంటి వెహికల్స్ అనుమతించబడవన్నారు. పట్టాభిపురం, రవీంద్ర నగర్, శ్యామల నగర్, గుజ్జనగుండ్ల ప్రాంతాల నుండి కలెక్టరేట్ వైపు వచ్చు ట్రాఫిక్ ను టిజెపిఎస్ కాలేజీ వద్ద కంకరగుంట ఫ్లైఓవర్ మీదకు అనుమతించకుండా ఉండర్ పాస్ ద్వారా కలెక్టరేట్ వైపు అనుమతించనున్నట్టు తెలిపారు. పట్టాభిపురం, రవీంద్ర నగర్, శ్యామల నగర్ ప్రాంతాలలో, భద్రతా కారణాల రీత్యా ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గానికి దారి తీసే శ్యామల నగర్ మూడవ రోడ్డు వద్ద, రెండవ రోడ్డు వద్ద, ఒకటవ రోడ్డులోను కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నాయన్నారు. పట్టాభిపురం లో శ్యామల నగర్ రైల్వే గేట్ నుండి ఆర్మీ రిక్రూట్మెంట్ సెంటర్ వైపు వచ్చు ట్రాఫిక్ ను అందుబాటులో ఉన్న పక్క మార్గాల ద్వారా మళ్లించనున్నట్టు తెలిపారు. హౌసింగ్ బోర్డు, ఎన్జీవో కాలనీ ప్రాంతాల నుండి శ్యామల నగర్ గేటు వైపు వచ్చేవారు వీలైనంతవరకు నల్లపాడు నుండి చుట్టుగుంట వైపు వెళ్ళు రోడ్డుని వినియోగించుకోవాలన్నారు.

శ్యామల నగర్ గేటు వైపు వచ్చినవారు గేటు దాటకుండా, గేటు వద్ద నుండ ఎటి అగ్రహారం లో పట్టాల పక్కన ఉన్న రోడ్డు ద్వార నేరుగా కంకరగుంట అండర్ పాస్ వద్దకు వెళ్లి అండర్ పాస్ ద్వారా పట్టాభిపురం వైపు వెళ్లి మరల అవతల వైపు అండర్ పాస్ ద్వారా కలెక్టరేట్ వైపు వెళ్లాలని అన్నారు. ముఖ్యమంత్రి ప్రయాణించే సమయంలో శ్యామల నగరు, పట్టాభిపురం మెయిన్ రోడ్డు లో ట్రాఫిక్ అనుమతించబడదు అని జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హాఫీజ్ తెలిపారు.

కెసిఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

జెడిఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బిఆర్‌ఎస్ పేరుతో రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత కెసిఆర్‌కు లేదనిజై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం(జె డి ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రులు సమైక్యంగా రాజకీయాల కతీతంగా విభజన హక్కులను సాధించుకోవాలని కెసిఆర్ మోసపూరిత మాటలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్థానిక బ్రాడీపేట ఎస్‌హెచ్‌వో సమావేశ మందిరంలో ఫోరం ఆధ్వర్యంలో 'ఆంధ్ర వ్యతిరేకి కెసిఆర్ రాజకీయాలు ఎపి కి అవసరమా?' అనే అంశం పై సమావేశం నిర్వహించారు. జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ కెసిఆర్‌కు ఆంధ్రులను అవమానించిన చరిత్ర ఉందన్నారు. ఏకపక్షంగా జరిగిన రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ దారుణంగా నష్టపోయిందన్నారు. కెసిఆర్‌ను జగన్ ప్రోత్సహించి రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. కెసిఆర్ బేషరతుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సేవాకుమార్ (ఆమ్ ఆద్మీ పార్టీ) వల్లూరి సదాశివ రావు-లోక్ సత్తా, సికిందర్ అరుణ- యువజన నాయకుడు, జొన్నలగడ్డ రామారావు(ఆర్థికవేత్త) కొరివి వినయ కుమార్-(కాంగ్రెస్) ఎన్.రామారావు(మానవత సేవ సంస్థ) గారపాటి రాహుల్ కుమార్,భూపతి సునీల్ కుమార్ (దళిత బహుజన ఫ్రంట్), లోకాల మురళీకష్ణ(కార్మిక నాయకుడు) తదితరులు ప్రసంగించారు.

ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అప్పారావు మాట్లాడుతూ జిల్లాలో గతేడాది చేసిన పనికి రూ.1.69 కోట్లు రావాల్సి ఉందని, వీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధించాలని, పలుగు, పారా, తట్టా, తాగునీటికి డబ్బులు చెల్లించాలని, మెడికల్ కిట్టు, పే స్లిప్పులు మంజూరు చేయాలని, పని చేసే ప్రతి గ్రూపునకు పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం స్పందనలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, బి.కోటేశ్వరి, నాయకులు అజయ్, శివయ్య, భద్రయ్య రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, నాయకులు భాస్కరరావు, సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, వై.నేతాజీ, నాయకులు కాకుమాను నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రిజ్‌భూషణ్‌చరణ్‌సింగ్‌ను అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తొలగించటం ప్రజస్వామికమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దేశ కీర్తిని ఇనుమడింప చేసిన క్రీడాకారులు తమకు అన్యాయం జరిగిందని రోడ్డు ఎక్కితే ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. లైంగిక వేధింపులపై సుప్రీంకోర్టు ద్వారా న్యాయ విచారణ జరిగేలా చూడాలని, రెజ్లర్లకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్ష, కార్యదర్శులు రమణ, కళ్యాణి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, వై నేతాజీ, నాయకులు ఇ.అప్పారావు, కృష్ణకాంత్, రామకృష్ణ, కృష్ణకుమారి, అజయ్ కుమార్, లక్ష్మణరావు కె.శ్రీనివాస్, ఖాసింవలి పాల్గొన్నారు.

తుది దశకు ఇళ్ల లేఅవుట్ల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

వేశామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాకు కేటాయించిన 751.93 ఎకరా ల్లోని 14 లే అవుట్లు, గుంటూరు జిల్లాకు కేటాయించిన 650.65 ఎకరాల్లోని 11 లే అవుట్లు అభివృద్ధి చేపట్టి 67,700 హద్దు రాళ్లు వేసి ప్లాట్లను అందుబాటులోనికి తెస్తున్నామని వివరించారు. ఇళ్ల స్థలాల మార్కింగ్, నంబరింగ్ ప్రక్రియను రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో పూర్తి చేస్తున్నా మని తెలిపారు.

ఎసిబి వలలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

మార్చిలోనే రూ.5 వేలు లంచంగా తీసుకున్నాడు. సూర్యప్రకాశరావు ఈ మధ్యకాలంలో రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలకు కొన్ని రాయితీలను కోరుతూ హైకోర్టులో పిటీషన్ వేశారు. అయితే దానికి సంబంధించి కౌంటర్ వేయాలంటే మరో రూ.5 వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ఇష్టం లేని సూర్యప్రకాశరావు ఎసిబిని ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అధికారులు వలపన్ని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమి షనర్ ఆఫీసులో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చే ప్రజల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. కలెక్టరేట్ లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ స్పందన హాల్ లో సోమవారం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. సమస్యలను సంబంధిత జిల్లా అధికారులకు అందజేసి, పరిష్కార మార్గం చూపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 150 మంది అర్జీ దారులు తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా పరిపాలన అధికారిని వేడుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ సాధ్యమైనంత త్వరగా ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం లు స్వీకరించి సంబంధిత జిల్లా అధికారులకు వాటిని అందజేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. "జగనన్నకు చెబుదాం" (స్పందన) కు సమస్యలను తెలియజేసేందుకు వచ్చిన అర్జీదారులకు, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ తరఫున వై వై.వి.ఆర్ ఫౌండేషన్ (తుంగపాడు) నిర్వాహకులు వై. వెంకటరత్నం అనేదాత ప్రజలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్పందన అర్జీదారులకు ఉచిత అన్నదానం అందించిన దాతలను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లాకు చెందిన పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'స్పందన'లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్, జెసి శ్యాం ప్రసాద్

అసభ్యకర దూషణపై కేసు

ప్రజాశక్తి- తెనాలి: మహిళను అసభ్యకరంగా దూషించిన వ్యక్తిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు రూరల్ గ్రామం అంగలకుదురుకు చెందిన ప్రతాప్ అదే గ్రామానికి చెందిన చెన్నుపాటి సురేష్ వద్ద కొంత సొమ్మును అప్పుగా తీసుకున్నాడు. తిరిగ్గిలంచ్డంలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతాప్ కు సురేష్ లీగల్ నోటీస్ పంపించాడు. అప్పటినుంచి సురేష్ ఫోన్ చేసినా ప్రతాప్ స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రతాప్ భార్య కు ఫోన్ చేసి సురేష్ అసభ్యకరంగా మాట్లాడాడని బాధితురాలు ఫిర్యాదు చేయ డంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

టాటా ఏసీ బోల్తా పడటం తో వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయిన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్ లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సత్తెనపల్లి నుంచి విజయపురి సౌత్ లోని సాగరమాత ఆలయానికి వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణం అవుతుండగా కుడి జల విద్యుత్ కేంద్రం మూలమలుపు వద్దకు రాగానే ఒక్కసారిగా టాటా ఏసీ బోల్తా పడింది. దీనితో వాహనంలో ప్రయాణిస్తున్న శ్రీరామ మల్లీశ్వరి,మంత్రాలమ్మ, సుజాత, యండపల్లి సీతారావమ్మ లకు తీవ్ర గాయాలు కాగా దాసరి కమల కుమార్ తో పాటు ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను విజయపురి సౌత్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య

ప్రజాశక్తి-ఫిరంగిపురం: మండలంలోని మునగపాడుకు చెందిన ఇరపనేని నాగలక్ష్మి (21) ఆత్మహత్యకు పాల్పడింది. గత నెల రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్న ఆమె, నరసరావుపేట గవర్నమెంట్ ఆసుపత్రికి వెళుతోంది. వైద్యులు సూచించిన మందులు వాడుతోంది. అయినప్పటికీ కడుపు నొప్పి తగ్గకపోవడంతో ఆ బాధ తట్టుకోలేక ఈ నెల 19 వ తేదీ ఉదయం 11.00 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమ యంలో పురుగుమందును కూల్‌డ్రింక్‌లో కలుపుకొని తాగింది. వాంతులు చేసుకుంటున్న ఆమెను గమ నించిన బంధువులు చికిత్స నిమిత్తం ఆమెను నరసరావుపేట లోని వివేకానంద ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న క్రమంలో సోమవారం మధ్యాహ్నం మృతి చెందింది. మృతురాలి తండ్రి సాకే లింగయ్య మేరకు ఫిరంగిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. నాగలక్ష్మి భర్త పేరు కోటేశ్వరరావు. వీరికి ఒకటిన్నర సంవత్సరాల కుమారుడు పది నెలల పాప ఉన్నారు.

చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య



ప్రజాశక్తి- నూజెండ్ల : మండలం లోని రవ్వవరం గ్రామంలోని శ్రీకొండ గురవయ్య స్వామి వారి గుడి కి దగ్గర ఫారెస్ట్ లోని ప్రకా శం జిల్లా, ముండ్ల మూరు మండలం లోని వేముల గ్రామ స్తుడు గోపిరెడ్డి వెంకటేశ్వర్లు ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. తన పంచెతో వేప చెట్టుకు ఉరి వేసు కున్నట్లు శావల్యపురం ఎస్ఐ జి.రవికృష్ణ తెలిపారు. వెంకటేశ్వర్లు నాలుగేళ్లుగా తన కుటుంబ సభ్యు లతో విజయవాడ లోని గొల్లపూడిలో నివసిస్తున్నట్లు చెప్పారు. రెండేళ్లుగా అతను మతిస్థిమితో కోల్పోయాడని, సరిగా ఉండటం లేదని అన్నారు. ఈ నెల 15వ తేదీ నుండి కని పించటం లేదని అతని కుటుంబ సభ్యులు తెలిపినట్లు పేర్కొన్నారు. ఆత్మహత్య ఘటనపై కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు

ద్విచక్ర వాహనం అపహరణ

ప్రజాశక్తి-తెనాలి: ఇంటి ముందు నిలిపి ఉంచిన బుల్లెట్ ఉదయానికి మాయమైన సంఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కథనం ప్రకారం జయప్రకాష్ నగర్‌కు చెందిన శ్రీనివాసరావు ఆదివారం రాత్రి తన బుల్లెట్ ను ఇంటి ముందు నిలిపి ఉంచాడు. సోమవారం ఉదయానికి వాహనం మాయం కావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించటంతో కేసు నమోదు చేశారు.

ఇసుక అక్రమ త్రవ్వకాలను ఆపివేయాలి

ప్రజాశక్తి-కొల్లిపర: ఇసుక అక్రమ త్రవ్వకాలను ఆపివేయాలని జనసేన రాష్ట్ర సహకార దర్శి రవికాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జనసేన పార్టీ పిలుపుమేరకు కొల్లిపర లో ప్రదర్శన నిర్వహించి అనంతరం తహశీల్దార్ జి నాం చారయ్య ఎంపీడీవో పి శ్రీనివాసులు ఎస్సై రవీంద్రారెడ్డిలకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు ముగిసిన జేపీ సంస్థ, సంస్థ ములుగులో కొందరు అక్రమ ఇసుక త్రవ్వ కాలను నిర్వహిస్తున్నారని ప్రభుత్వం వెంటనే అక్రమ ఇసుక త్రవ్వకాలను నిలుపుదల చేయాలని కోరారు.

ఇసుక అక్రమంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తుళ్లూరు: మండలం లోని కృష్ణానది నుంచి ఇసుక అక్రమ రవాణా పెద్ద ఎత్తున సాగుతోందని జనసేన నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసు కను అక్రమంగా ట్రాక్టర్ లు,లారీల్లో తరలిస్తున్నారని సోమవారం ఎస్ ఐ ఆరోగ్య రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఎర్ర గోపు నాగ రాజు, సుబ్బారావు,బి సురేంద్ర,బి ప్రేమ్ నివాస్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

ప్రజాశక్తి- మేడికొండూరు : మండలంలోని పాలడుగులో సోమవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట రాయుళ్లను పట్టు కున్నా రు. ఎనిమిది మంది పేకాట ఆడుతున్నారని సిఐ వాసుకి సమాచారం మేరకు ఈ దాడి నిర్వహించినట్లు తెలిపారు. మేడికొండురు ఎస్ఐ మధు పవన్ పోలీస్ సిబ్బంది, డేవిడ్, నజీర్, రామారావు, కోటయ్య, శ్రీకాంత్ లు ఈ దాడిలో పాల్గొన్నారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మం దిని పట్టుకొని, వారి వద్ద నుండి రూ. 5260 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు

దక్షిణ భారత స్థాయిలో కళా ఉత్సవానికి కృషి

ముగిసిన కళాసాగరి ట్రస్ట్ తృతీయ వార్షికోత్సవ పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ

దక్షిణ భారతదేశంలోని కళాకారులందరూ పాల్గొనేలా ఒ గొప్ప కళా ఉత్సవాన్ని నిర్వహించాలనే ఆలోచన ఉందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. కళాసాగరి ట్రస్ట్ వినుకొండ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా మూడ్రోజులుగా నిర్వహిస్తున్న వివిధ కళా పోటీలు సోమవారం ముగిశాయి. చివరి రోజు పోటీల్లో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 30 మందికి పైగా గాయని గాయకులు గానాలాపన చేశారు. సాయంత్రం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందించారు. జాషువా కళాప్రాంగణం విస్తరణ అంశాన్ని ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయ ప్రస్తావించగా ఎమ్మెల్యే స్పందిస్తూ మున్సిపాల్టీకి వెంటనే చెప్పి పనులు చేపట్టేలా మాట్లాడ తామని హామీనిచ్చారు. అనంతరం రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు, మేఘనా ఫుడ్స్ అధినేత బొల్లా రమేష్‌బాబు, నాట్య గురువులు రేవతి, భరణిను ఎమ్మెల్యే సత్కరించారు. ట్రస్ట్ సభ్యులు సదాశివరావు, కోటి, డానియల్ కుమార్, జె.వెంకట్రావు, రవి, జైచంద్రపాల్ పాల్గొన్నారు. విజేతల వివరాలు.. శాస్త్రీయ నృత్యంలో.. ప్రథమ బహుమతి శాంతన (చందు డాన్స్ అకాడమీ ఒంగోలు), ద్వితీయ బహుమతి భాగ్యలక్ష్మి (పావని డాన్స్ అకాడమీ గుంటూరు), తృతీయ బహుమతి గంగినేని నిత్య మాన్విత (నరసరావుపేట) స్పెషల్ జ్యూరీ కె.నాగఅక్షయ (కందుకూరు). జానపద నృత్యాల్లో.. ప్రథమ బహుమతి హిరణ్యాసాయి (భరణి నత్య అకాడమీ గుంటూరు) ద్వితీయ బహుమతి హర్షిత (చందు డాన్స్ అకాడమీ ఒంగోలు), తృతీయ బహుమతి విజయ (పావని డాన్స్ అకాడమీ గుంటూరు). మోడరన్ డాన్స్ విభాగంలో ప్రథమ బహుమతి శివమణి (దొనకొండ) ద్వితీయ బహుమతి అజయ్ (వినుకొండ), తృతీయ బహుమతి వివేకానంద (వేల్పూరు). పాటల పోటీల్లో ప్రథమ బహుమతి ఎమ్మెస్ శివబాబు (విజయవాడ), ద్వితీయ బహుమతి టి.వెంకట్రావు (బెల్లంకొండ), తృతీయ బహుమతి టి.సుబ్బారావు (అంచుల వారిపాలెం).

కళాకారులకు బహుమతి ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

In The Court Of The Principal Junior Civil Judge :: Nuzvid

O.S.No. 87/2020

Between:

State Bank Of India, Nuzvid town Branch Rep. by its Branch Manager /Principal Officer. ***...Plaintiff***

Vs

1) Gantela Sushama, D/o. Innaiah Raju, Hindu, aged 27 years, properties and resident D.No., V.P.South, Nagarjuna Sagar, Police Quarters, PC-1, Guntur Dist.,

2) Gantela Innaiah Raju, S/o. Rayappa, Hindu, aged 54 years, properties and resident D.No., V.P.South, Nagarjuna Sagar, Police Quarters, PC-1, Guntur Dist.,

...Defendants

NOTICE

Please take notice that the above said matter is posted to **16-06-2023 at 10:30 hours before the Hon'ble Court** for the appearance of above named defendants either in person or through their counsel to submit answer to the claim of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR

Advocate for Plaintiff/s,

Nuzvid, Eluru District.

పర్స సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పిస్తున్న కృష్ణయ్య, విజయ్‌కుమార్ తదితరులు

ఆదర్శ కార్మికోద్యమ నేత పర్స సత్యనారాయణ : వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆదర్శ కార్మికోద్యమ నేత పర్స సత్యనారాయణ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పర్స సత్యనారాయణ వర్ధంతి సభ సోమవారం నిర్వహించారు. చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వి.కృష్ణయ్య మాట్లాడుతూ కార్మికవర్గ హక్కుల కోసం నిరంతరం శ్రమించిన ఆదర్శమూర్తి సత్యనారాయణ అని, ఆయన జీవితం కార్మిక వర్గానికి అంకితమైందని చెప్పారు. సింగరేణి కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు చేయడంలో పర్స సత్యనారాయణ పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా కార్మిక, కర్షక, పేద వర్గాల హక్కుల కోసం గళమెత్తారని, అనేక నిర్బంధాలను సైతం ఎదురొడ్డి ఉమ్మడి రాష్ట్రంలో కార్మిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాత్ర మరువలేనిదని వివరించారు. సమ సమాజ స్థాపన జరగాలంటే ఎర్రజెండా మార్గమే సరైనదని నమ్మి జీవితాంతం ఆచరించి చూపిన పర్స సత్యనారాయణ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కార్మిక, కర్షక ఐక్య పోరాటాలను నడపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు.

మూణ్ణెల్లుగా వేతనాల్లేవు..

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు అంగన్వాడీల వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి

అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లకు మూణ్ణెల్లుగా వేతనాలు ఇవ్వలేదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు చెప్పారు. సత్తెనపల్లికి సోమవారం వచ్చిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నాయకులు వినతిపత్రం ఇచ్చి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్‌గా, హెల్పర్స్‌గా పని చేస్తున్న వారిలో ఎక్కువమంది ఒంటరి మహిళలని, వారికి మరో ఆధారం లేకపోవడం, జీతాలు ఆలస్యం కావడంతో కుటుంబ జీవనం కష్టంగా మారిందని చెప్పారు. పైగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం కింద వంట తయారీ, వాటికి సరుకుల కొనుగోలు, గ్యాస్ తదితర ఖర్చులనూ అంగన్వాడీలే భరించాల్సి వస్తోందని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ వేతనాలు ఇచ్చినా పూర్తిగా ఇవ్వడం లేదని, రెండు మూడు నెలల జీతాలను ఆపుతోందని తెలిపారు. పెండింగ్ వేతనాలన్నీ ఇప్పించి తమను అప్పుల నుండి బయటపడేయాలని కోరారు. లక్ష్మణరావు స్పందిస్తూ అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు శివకుమారి ఉన్నారు.

ఆర్థిక మోసాలు, బెదిరింపులపై ఫిర్యాదుల వెల్లువ

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 72 ఫిర్యాదులు ఇచ్చారు. అందరి సమస్యలను విన్న ఎస్‌పి వై.రవిశంకర్‌రెడ్డి పరిష్కారానికి అధికారులకు ఆదేశించారు. అర్జీదార్లకు వినతులు రాయడంలో పోలీసు సిబ్బంది సహకరించగా పట్టణానికి చెందిన మురళి పెయింట్స్ యజమాని కోట లక్ష్మణ, కాకుమాను బజారు గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ కొత్త పెద్దన్న ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు చేశారు. డీఎస్పీలు కెవి మహేష్, ఆదినారాయణ, పల్లపురాజు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

46 మంది రైతులం రూ.70 లక్షల మిర్చి పంటను వ్యాపారికి విక్రయించగా డబ్బులివ్వకుండా బెదిరిస్తున్నాడని గురజాల మండలం తేలుకుట్ల రైతులు వాపోయారు. విదేశాల్లో వర్క్ పర్మిట్ వీసా ఇప్పిస్తానని రూ.13 లక్షలు తీసుకున్న వారు ఇప్పుడు బెదిరిస్తున్నారని పిడుగురాళ్లకు చెందిన యువకుడు ఫిర్యాదు చేయగా ప్రేమ పేరుతో శారీరకంగా వాడుకుని ఇప్పుడు అధిక కట్నం ఇస్తేనే పెళ్లి చేసుకుంటానంటూ వేధిస్తున్నాడని యువతి వాపోయింది.

దర్శకుడు నా కథను అమ్ముకున్నాడు

సినీ, నాటిక కథ రచయితనైన తాను అనేక మంది సినీ రచయితలకు కథా సహకారం అందించానని, తనకు హైదరాబాద్‌లో పరిచయమైన సినీ దర్శకుడు ముప్పాళ్ల మండలం గోళ్లపాడుకు చెందిన గోళ్లపాటి నాగేశ్వరరావు తన కథను అతని పేరుతో నమోదు చేసుకుని అధిక మొత్తంలో అమ్ముకున్నారని సత్తెనపల్లి మండలం గుడిపూడికి చెందిన సయ్యద్ మస్తాన్‌వలి ఫిర్యాదు చేశారు. తన రచనలను తిరిగివ్వాలని అడుగుతుంటే బెదిరిస్తున్నారని చెప్పారు.

చెల్లెలు ఆచూకీ కోసం..

బాబాయి పిన్ని చనిపోవడంతో వారి కుమార్తె శిరీషను తామే పెంచామని, అయితే తమకు చెప్పకుండానే 4 నెలల క్రితం తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌కు చెందిన సందీప్‌ను పెళ్లి చేసుకుందని, మూడ్రోజులుగా ఆమె కనిపించడం లేదని పట్టణంలోని సాయినగర్‌కు చెందిన ప్రసన్న లక్ష్మి ఫిర్యాదు చేశారు. తాను ప్రమాదంలో ఉన్నా కాపాడాలంటూ తన చెల్లి నుండి సందేశాలు వస్తుండగా.. తాను దుబాయ్‌లో ఉన్నానని, మీరేమైనా చేస్తే అంతు చూస్తానంటూ ఆమె భర్త ఫోన్‌లో బెదిరిస్తున్నారని చెప్పారు. పోలీసులు కలుగజేసుకుని తన చెల్లిని కాపాడాలని కోరారు.

అదనపు డబ్బుల కోసం బెదిరింపులు

కొన్నేళ్ల క్రితం ఈపూరు మండలం అంగలూరులో 4.05 ఎకరాల పొలాన్ని కొని రిజిస్ట్రేషన్ చేయించామని, ఆ భూమికి ఇప్పుడు ధర పెరడంతో ఇంకా డబ్బులివ్వాలంటూ భూమి అమ్మిన చేబ్రోలు శివప్రసాద్ ఇబ్బంది పెడుతున్నాడని గుంటూరులోని ఏటి అగ్రహారానికి చెందిన దోనెపూడి వెంకట సుబ్బారావు ఫిర్యాదు చేశారు. గతేడాది జనవరిలో వరి కోత కొస్తుండగా అడ్డుకున్నారని, తనపై దాడి కూడా చేస్తే ఈపూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని చెప్పారు. అధికార పార్టీ అండతో పోలీసులతోనూ గొడవ పెట్టుకున్నాడని చెప్పారు.

ఫిర్యాదును పట్టించుకోవడం లేదు

తాను బ్యాంకులో పొలాన్ని తనఖా పెట్టిన సొమ్మును ఈ నెల 9న కొందరు లాక్కెళ్లారని, దీనిపై వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయడం లేదని, చర్యలూ లేవని రొంపిచర్ల మండలం రైతు నగర్‌కు చెందిన ఏలూరి సిద్దారావు ఫిర్యాదు చేశారు. గతంలోనూ తాను ఎస్పీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశానన్నారు.

నకిలీ మిర్చినారు అమ్మారు

నకిలీ నారు అమ్మిన పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లికి చెందిన అమరలింగేశ్వర నర్సరీ యజమాని నుండి నష్ట పరిహారం ఇప్పించాలని దాచేపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన మేకల నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. గతేడాది 2.50 ఎకరాల్లో మిర్చి చేయగా పూత పూర్తిగా రాలిపోయిందని, నివారణకు రూ.లక్షల మందులు పిచికారీ చేసినా ప్రయోజనం లేదని చెప్పారు. నర్సరీ యజమానిని సంప్రదించగా రూ.20 వేలే ఇస్తానంటున్నారని, స్పందనలో, దాచేపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని అన్నారు.

భర్త మృతి బీమా నగదు కోసం వేడుకోలు..

తన భర్త భిక్షాలు వెళ్తున్న ఆటోను రాజుపాలెంలో లారీ ఢీకొందని, తీవ్రంగా గాయపడిన భర్త వైద్యానికి రూ.3 లక్షలు ఖర్చయ్యాయని, అయినా వారం తర్వాత మృతి చెందాడని క్రోసూరు మండలం పెరికపాడుకు చెందిన పెద్దింటి పుల్లమ్మ ఫిర్యాదు చేశారు. ఆటో యజమాని రూ.20 వేలే ఇస్తామంటున్నారని, బీమా నగదు ఇప్పించాలని స్టేషన్ చుట్టూ తిరిగినా ఫలితం లేదని చెప్పారు.

కేసు నమోదుకు డబ్బులు డిమాండ్

తమ దుకాణంలోని రూ.55 వేలను వసంత కుమార్ చోరీ చేశాడని, సిసి కెమెరాల ద్వారా నిందితుల వివరాలను పోలీసులకు ఇచ్చినా పట్టించుకోపోగా కేసు నమోదుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని మాచర్లకు చెందిన వల్లెపు శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. తమ వద్ద కొంద డబ్బునూ పోలీసులు తీసుకున్నారని, మరోవైపు తమపై వసంతకుమార్ ఎదురు కేసు పెట్టి వేధిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

కౌన్సిలర్లమంటూ స్థలం కబ్జా

కబ్జా కోరల్లో ఉన్న తమ స్థలాన్ని విడిపించాలని వినుకొండ చీకటీగలపాలేనికి చెందిన వేల్పుల శ్యాం కుమార్, లలిత దంపతులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని 40 ఏళ్ల నుండి అనుభవిస్తున్న వ్యక్తి వద్ద నుండి తాము రూ.5 లక్షలకు తమ్మిదేళ్ల కిందట కొన్నామని, ఆ స్థలాన్ని వార్డు కౌన్సిలర్లమంటూ తేజ, కళ్యాణ్ ఆక్రమించారని, నిలదీసినందుకు చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు.

దాడి చేసిందేగాక రాజీకోసం గొడవ

కరోనా సమయంలో తమ ఇంటి పక్కన ఖాళీ స్థలంలో చెత్త వేయొద్దని చెప్పినందుకు సమీప బంధువులు ఆలేటి శ్యాంసన్, యాకోబు వారి కుటుంబ సభ్యులు దాడి చేశారని, దీనిపై కోర్టులో కేసు నడుస్తుండగా ఇప్పుడు రాజీకోసం గొడవ పడుతున్నారని రెంటచింతల మండలం తుమ్మకోటకు చెందిన ఆలేటి దానయ్య ఆశీర్వాదం దంపతులు ఫిర్యాదు చేశారు.

డబ్బుల కోసం భార్యాబిడ్డల్నీ తీసుకెళ్లారు

భార్యా పిల్లలను అత్తమామాలు తీసుకెళ్లారని, తాను వారి వద్దకు వెళ్లినా రానివ్వకుండా డబ్బులు బాగా సంపాదిస్తేనే వారిని పంపుతామంటున్నారని అత్తమామాలు అనంతలక్ష్మి, బాజి, బావమరిది ఆంజనేయులుపై సత్తెనపల్లి మండలం నందిగానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ అన్నవరపు వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. పోలీసులకు తాను ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు.

రౌడీ షీటర్ వేధింపులు

తమ ఇంటికి సమీపంలో ఉండే రౌడీ షీటర్ సుధాకర్, అతని కుటుంబీకులు తనను దూషిస్తున్నారని, పోలీసులకు చెప్పినా పట్టించుకోపోగా వారి దూషణలు ఎక్కువయ్యాయని పిడుగురాళ్ల పట్టణం సుందరయ్య కాలనీకి చెందిన ఉల్లిగడ్ల శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

మహిళా రైతుకు మిర్చి వ్యాపారి, దళారి మోసం..

భర్త 12 ఏళ్ల క్రితం మృతి చెందినా మనోస్థైర్యం కోల్పోకుండా వ్యవసాయం చేస్తూ పిల్లలను పెద్ద చేశానని రెంటచింతలకు చెందిన మందపాటి వెంకట నరసమ్మ చెప్పారు. తన మిర్చిపంటను ఎర్రగొండపాలెం మండలం మల్లపాలేనికి చెందిన మహిళకు తమ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు పేరం శ్రీనివాసరెడ్డి దళారీగా ఉంటూ 8 క్వింటాళ్లు కొనుగోలు చేశారని, డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేసినందుకు శ్రీనివాసరెడ్డి దూషించాడని, తాను మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కళ్లంలో ఉన్న మరో 15 క్వింటాళ్ల మిర్చిని దొంగతనంగా శ్రీనివాసరెడ్డి అమ్ముకున్నాడని వాపోయారు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

కోడలి వేధింపులకు పోలీసుల వత్తాసు

తమను కోడలు వేధిస్తున్నా పిడుగురాళ్ల పోలీసులు ఆమెకే వత్తాసుగా ఉంటున్నారని అచ్చంపేటకు చెందిన ఖాదర్ మస్తాన్ ఫిర్యాదు చేశారు.

కొడుకు గెంటేశాడు

తన భార్య సంతోషంగా ఉండాలంటే మీరు ఇంట్లో ఉండకూడదంటూ ఒక్కగా నొక్క కుమారుడుత తమను ఇంటి నుండి వెళ్లగొట్టాడని సాగర్‌బాబుపై పిడుగురాళ్ల మండలం జానపాడుకు చెందిన బుడిగపోగు ఏసుదాసు ఎలిసెమ్మ దంపతులు ఫిర్యాదు చేశారు. 10 రోజుల నుండి ఇరుగుపొరుగు ఇళ్ల ఆవరణలో ఉంటున్నామని, పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం చేయలేదని అన్నారు.

భర్త వదిలించుకోవాలని చూస్తున్నాడు

మూగ అయినా తనను వివాహం చేసుకున్న ఒప్పిచర్లకు చెందిన మహంకాళి మహేష్ కుమార్తె పుట్టాక తనను నిర్లక్ష్యం చేస్తూ మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకు న్నాడని, తనను వెల్లగొట్టాడని కారంపూడి మండలం సమాధానంపేటకు చెందిన విజయలక్ష్మి తన తండ్రితో కలిసి వచ్చి ఫిర్యాదు చేశారు.

స్థలం కబ్జా పై ఫిర్యాదు : అధికార పార్టీ అండదండలతో కోట్ల శివ శంకర్ అనే వైసిపి నాయకుడు తన 5 సెంట్ల స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారని ముప్పాళ్ల మండలం దమ్మాలపాడుకు చెందిన వృద్ధుడు దబ్బారి లక్ష్మయ్య ఫిర్యాదు చేశారు.

వ్యవసాయ మోటార్లు అపహరణతో బెంబేలెత్తుతున్న రైతులు

పరిశీలించిన ఎపి రైతు సంఘం - చోరీలను అరికట్టాలని డిమాండ్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

అసలే వేసవికాలం... ఎండలు మండుతుంటే పచ్చని పైర్లు ఎండుతున్నాయి. మూలిగే నక్క పైన తాటికాయ పడ్డ చందాన, లక్షల రూపాయల కౌలు చెల్లించి, సేద్యం చేసే రైతన్నకు పంటపై వచ్చే తెగుళ్ళు, పంట నష్టాలు ఒకవైపు అయితే వ్యవసాయ మోటార్లు చోరీకి గురవడంతో బెంబేలెత్తుతున్నారు. ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో పంట పొలాలలో ఉన్న వ్యవసాయ మోటార్లు వరుసగా మాయమవుతున్నాయి. శనివారం అర్ధరాత్రి దాటాక వరుసగా మూడు పంపుసెట్లు చోరీకి గురైన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. కుంచనపల్లి గ్రామానికి చెందిన అమ్మిశెట్టి వెంకయ్య, అమ్మిశెట్టి అర్జునరావు, అమ్మిశెట్టి సుబ్బారావు అనే రైతుల పొలాలలో మూడు వ్యవసాయ మోటార్లను దొంగలు మోటార్ బోల్టులను చాకచక్యంగా ఊడదీసి అపహరించుకు పోయిన ఘటన కుంచనపల్లి లో సంచలనంగా మారింది. గ్రామానికి చెందిన మరొక రైతు రత్నారెడ్డి పొలంలో ఉన్న వ్యవసాయ మోటార్ను ఎత్తుకెళ్లేందుకు దొంగలు ప్రయత్నించారు.

పరిశీలిస్తున్న జొన్నా శివశంకర్ తదితరులు

మోటార్ బోల్టులు ఊడకపోవడంతో అక్కడే వదిలేసారు. వాణిజ్య పంటలైన అరటి, పసుపు, మొక్కజొన్న, ఆకుకూరలు పండించే రైతులు, వరుస మోటార్ పంపులు చోరీలతో లబోదిబోమంటున్నారు. రైతుల పంట పొలాలలో ఒకేరోజు మూడు మోటార్ పంపులు చోరీకి గురైన విషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమవారం కుంచనపల్లిలో రైతుల మోటార్ పంపు సెట్ లచోరీలకు గురైన ప్రాంతాన్ని సందర్శించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ లక్షల రూపాయలతో వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని, వ్యవసాయం చేసే రైతుల పంట పొలాలలో, వరుసగా వ్యవసాయ మోటార్ల చోరీకు గురవడం బాధాకరమన్నారు. వేసవికాలం పంటలకు నీళ్లు పెట్టుకునే క్రమంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాత్రి వేళలో వ్యవసాయ మోటార్ల చోరీలకు గురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఒక్కో మోటారు రూ.50వేలు ఖరీదు అవుతుందని, ఇలా చోరీలు జరగడం వలన పంటలకు నీళ్లు పెట్టుకోలేక, పంట నష్టం తో పాటు, సరైన గిట్టుబాటు ధర లేక వ్యవసాయ పనిముట్లు చోరీలకు గురవడంతో అదనంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. గత నెలలో గ్రామానికి చెందిన బొడ్డు శేఖర్ అనే రైతు పొలంలో రెండు పర్యాయాలు వ్యవసాయ మోటారు చోరీకి గురైందని అన్నారు. వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులతో పాటు వ్యవసాయ మోటార్లు చోరీకి గురవడం వలన ఆ రైతు వ్యవసాయం ఆపుకునే పరిస్థితి దాపరించిందన్నారు. తక్షణమే వ్యవసాయ పొలాలలో వ్యవసాయ మోటార్లు అపహరణకు గురికాకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, రైతు నాయకులు అమ్మిశెట్టి రంగారావు, అమ్మిశెట్టి వెంకయ్య తదితరులు ఉన్నారు.

హ్యాపి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలి:

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యశాల హ్యాపి హాస్పిటల్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెనాలి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక చెంచుపేటలోని నిత్యసహాయమాత ఆలయ ఆవరణలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హ్యాపి హాస్పిటల్ అధినేత డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురౌతున్నాయని, వాటిని తేలిగ్గా తీసుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎలాంటి అస్వస్థత కలిగినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. డాక్టర్ అరుణ్‌తేజ, డాక్టర్ ధనుంజయ్, రెడ్‌క్రాస్ కార్యదర్శి ఎం.భానుమతి, శ్రీమన్నారాయణ, ఫాదర్ ఎన్.విజయానంద్, ఆర్ సాగర్, అందె మరియదాస్, రెడ్‌క్రాస్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిపిఎం నేత సాంబశివరావు కన్నుమూత

ప్రజాశక్తి - దుగ్గిరాల, గుంటూరు

- **అరుణాంజలి అర్పించిన నాయకులు, కార్యకర్తలు**
- **కుటుంబ సభ్యులూ ఉద్యమ బాటలోనే ..**
- **తుమ్మపూడిలో నేడు అంత్యక్రియలు**

ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ఉద్యమ జీవితం, సాధారణ జీవన నేపథ్యం, ప్రజా సమస్యలపై పనిచేసే సిపిఎం సీనియర్ నాయకులు వల్లభనేని సాంబశివరావు సోమవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. తుమ్మపూడిలో కుటుంబ సభ్యులు, బంధువులు, ఉద్యమ నాయకులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సాంబశివరావు కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి కడవరకూ జీవించారు. తన కుటుంబ సభ్యులను సైతం ఉద్యమ బాటలోనే నడిపారు. ఆయన మృతి ఉద్యమానికి తీరని లోటని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు.

నివాళులర్పిస్తున్న పాశం రామారావు తదితర నాయకులు

సిపిఎం సీనియర్ నాయకులు వల్లభనేని సాంబశివరావు (72) గుండె పోటుతో సోమవారం సాయంత్రం కన్నుమూశారు. ఈ నెల 20వ తేదీన గుండెపోటు రావడంతో తొలుత తెనాలికి, అక్కడినుండి విజయవాడ రమేష్ ఆసుపత్రికి తరలించారు. శస్త్రచికిత్స చేసినప్పటికీ పరిస్థితి విషమించి సాంబశివరావు కన్నుమూశారు. మరణ వార్త తెలిసిన వెంటనే బంధువులు ఆత్మీయులు తుమ్మపూడి గ్రామంలో ఉన్న ఆయన ఇంటికి చేరి కన్నీరు మున్నీరు అయ్యారు. సాంబశివరావు గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో నిరుపేద కుటుంబంలో 1951లో జన్మించారు. వారి అన్నయ్య రంగారావు స్ఫూర్తితో సాంబశివరావు వామపక్ష భావజాన్ని అందిపుచ్చుకున్నారు. వివాదాలకు అతీతంగా, అందరినీ కలుపుకుని పోయే స్వభావం అని, ఇప్పటికీ గ్రామంలో తాటాకు ఇల్లు ఆయన నిరాడంరానికి చిహ్నమని స్థానికులు తెలిపారు.

54 ఏళ్ల ఉద్యమ జీవితం

వామపక్ష ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసే వల్లభనేని సాంబశివరావు అన్నయ్య రంగారావు ప్రభావంతో రాజకీయాల్లోకి వచ్చారు. 1984లో కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు సిపిఎంవైపు మొగ్గు చూపారు. 1969లో వారి స్వగ్రామం తుమ్మపూడికి అనుకుని ఉన్న చిలువూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రాజకీయ పాఠశాలలో వాలంటీర్‌గా పనిచేశారు. ఆ రాజకీయ పాఠశాలకు అనేకమంది రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఆ ప్రభావంతో వామపక్ష ఉద్యమం పట్ల సాంబశివరావు ఆకర్షితులయ్యారు. 1971లో తుమ్మపూడిలో యువజన సంఘం ఏర్పాటు చేశారు. 1973లో తెనాలి తాలూకా యువజన సంఘం మొదటి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1972లో క్యాండిడేట్ సభ్యులుగా, 1973లో పూర్తి కార్యకర్తగా వచ్చారు. 1971లో కమ్యూనిస్టు ఉద్యమ నేత మోటూరి హనుమంతరావు తెనాలి పార్లమెంట్‌కు పోటీ చేసినప్పుడు సాంబశివరావు కార్యకర్తగా పనిచేశారు. పటిష్టంగా నిర్మాణం చేయడమే కాక అనేక మంది కార్యకర్తలను తయారు చేశారు. గ్రామంలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సర్పంచ్‌గా గెలిపించే కృషి చేశారు. గ్రామ అభివృద్ధికి కృషి జరిగింది. 1973 తెనాలి శాఖ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1978 –79లో తెనాలి తాలూకా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. యువజన సంఘం నుండి వ్యవసాయకార్మిక సంఘం తెనాలి తాలూకా కార్యదర్శిగా సుదీర్ఘకాలం భాధ్యతలు నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా రెండు పర్యాయములు, తెనాలి డివిజన్ సిపిఎం కార్యదర్శిగా రెండు సార్లు పనిచేశారు.

వల్లభనేని సాంబశివరావుకు భార్య, కుమారుడు సురేష్, కుమార్తె అరుణ ఇద్దరు పిల్లలు. ఆయన ఉద్యమంలో పనిచేయడమే కాకుండా కుటుంబ సభ్యులను కూడా ఉద్యమ జీవితంలో కొనసాగేలా చేశారు. కుమారుడు వి సురేష్ ప్రజాశక్తి బ్యూరో ఇన్‌ఛార్జిగాను, కోడలు గీత సిపిఎం రాష్ట్ర కార్యాలయంలోను పని చేస్తున్నారు. కుమార్తె అరుణ గుడివాడ సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. అల్లుడు బి శ్రీనివాస్ సిపిఎం పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ప్రాంతం కౌలు రైతు సంఘం బాధ్యతలు చూస్తున్నారు.

పలువురు నివాళి

సీపీఎం సీనియర్ నాయకులు వల్లభనేని సాంబశివరావు మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని నాయకులు తెలిపారు. తుమ్మపూడిలో సాంబశివ రావు భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యదర్శి వర్గసభ్యులు వై నేతాజీ, ఈమని అప్పారావు, కె నళినికాంత్, సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి, దుగ్గిరాల మండలం కార్యదర్శి జెట్టి బాలరాజు, నాయకులు నాగమల్లేశ్వరరావు, యోగేశ్వరరావు, యోహాను, అగస్టీన్, స్టాలిన్, నివాళు లర్పించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు వి ఉమామహేశ్వం రావు, కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు నటరాజు తదితరులు నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. జెవివి గుంటూరు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ బి సాంబిరెడ్డి, షేక్ అహ్మద్ హుస్సేన్, నాయకులు కె బాబు ప్రసాద్, సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. సిపిఎం పల్నాడు జిల్లా అమరావతి పట్టణ కార్యదర్శి బి సూరిబాబు సంతాపం తెలిపారు. రాజధాని డివిజన్ కమిటీ సంతాపం తెలుపుతున్నట్లు డివిజన్ కార్యదర్శి ఎం రవి తెలిపారు.

నేడు అంత్యక్రియలు

సిపిఎం సీనియర్ నాయకులు వల్లభనేని సాంబశివరావు భౌతికకాయాన్ని విజయవాడ నుండి సోమవారం రాత్రి స్వగ్రామం దుగ్గిరాల మండలం తుమ్మపూడికి తరలించారు. అంత్యక్రియలు మంగళవారం ఉదయం 10 గంటలకు తుమ్మపూడిలో నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

పల్నాడు జిల్లా కమిటీ సంతాపం

వల్లభనేని సాంబశివరావు మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని సిపిఎం పల్నాడు జిల్లా నాయకులు తెలిపారు. సత్తెనపల్లి పుతుంబాక భవన్‌లో నిర్వహించిన సంతాప సభలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ ఆంజనేయులు నాయక్, ఎ లక్ష్మేశ్వరరెడ్డి, జి రవిబాబు, ఏపూరి గోపాలరావు, గుంటుపల్లి బాలకృష్ణ, గుంటూరు మల్లేశ్వరి, ధరణికోట విమల తదితరులు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

రైతు సంఘం సంతాపం

రైతు సంఘం జిల్లా నాయకులు వ్లలభనేని సాంబశివరావు మృతికి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్నా శివశంకర్, కంచుమాటి అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. సాంబశివరావు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులుగా కొనసాగుతూ అనేక ఉద్యమాలు, ఆందోళనల్లో ముఖ్యపాత్ర పోషించారన్నారు. క్షేత్ర స్థాయిలో సాగు రైతుల సమస్యలను నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

మంగళగిరి పట్టణ కమిటీ సంతాపం

ప్రజాశక్తి-మంగళగిరి

సిపిఎం సీనియర్ నాయకులు, దుగ్గిరాల మండలం పార్టీ నాయకులు వల్లభనేని సాంబశివరావు సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతికి సిపిఎం పట్టణ కమిటీ సంతాపం తెలియజేసింది. పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం సోమవారం రాత్రి ఎం బాలాజీ అధ్యక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ సిపిఎం అభివృద్ధికి సాంబశివరావు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రజా ఉద్యమంలో పాల్గొని ప్రజల కోసం పనిచేశారని అన్నారు. సమావేశంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చంగయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం నాయకులు ఎం చలపతిరావు, ఎస్ గణేష్ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎం రవి

అమరుల ఆశయాలు ముందుకు తీసుకెళతాం

జొన్నకూటి వీర్లంకయ్య సంస్మరణ సభలో ఎం రవి

ప్రజాశక్తి - తుళ్లూరు

సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు జొన్నకూటి వీర్లంకయ్య మృతి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. వీర్లంకయ్య ద్వితీయ వర్ధంతి కార్యక్రమం సోమవారం సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ అధ్వర్యంలో తుళ్లూరులో జరిగింది. స్థానిక కమ్యూనిటీ హాలు నుండి అమరవీరులు పుచ్చలపల్లి సుందరయ్య, జె వీర్లంకయ్య, తాడిపినేని రాఘవయ్య, చెవల అంకయ్యలకు జోహార్లు తెలుపు ప్రదర్శన నిర్వహించారు. వీర్లంకయ్య స్మారక స్తూపం వద్ద ఎర్ర జెండా ఎగుర వేశారు. అనంతరం కమ్యూనిటీ హాల్ వద్ద సిపిఎం శాఖా కార్యదర్శి పేరం బాబూరావు అధ్యక్షతన సభ జరిగింది. సభలో రవి మాట్లాడుతూ తుళ్లూరు ప్రాంతంలో ప్రతి ఒక్కరూ వీర్లంకయ్యను ‘ కమ్యూనిస్ట్ వీర్లంకయ్య’ గా పిలిచే వారన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పని చేస్తూ అందరి ఆదరణ పొందారని అన్నారు. వీర్లంకయ్య ఆశయాలను ముందుకు తీసుకు వెళ తామ న్నారు. తొలుత వీర్లంకయ్య, పుచ్చలపల్లి సుందరయ్య, తాడిపినేని రాఘవయ్య, చవల అంకయ్య చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం, భాగ్యరాజు, వి వెంకటేశ్వరరావు, అమరావతి దళిత జెఎసి నాయకులు మేరిగ నాగేశ్వరరావు (బుజ్జి), వీర్లంకయ్య కుటుంబ సభ్యులు జె నవీన్ ప్రకాష్ పాల్గొన్నారు.

భాగ్యరెడ్డి వర్మకు బీమ్ భారత్ నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

అంటరానితనం నిర్మూలనకు హైదరాబాద్ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌లో కులనిర్మూలనకు, దళితుల విద్యావ్యాప్తికి నిరంతరం శ్రమించిన వ్యక్తి యం.భాగ్యరెడ్డి వర్మ అని బీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం అరండల్‌పేటలో భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి నిర్వహించారు. జెల్ది మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాగళ్ల ప్రకాష్ మాట్లాడుతూ తరతరాలుగా అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న కుల వివక్షతను రూపుమాపాలని, అంటరాని జాతులకు సమాన గౌరవం తెచ్చేందుకు సంఘసంస్కర్తగా ఆది హిందూ సమాజాన్ని ఏర్పాటు చేశారని, పంచములుగా పిలవబడుతున్న మాల, మాదిగలను చైతన్యపరిచేందుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి డి.రాజేంద్రప్రసాద్, ఎస్.కె.బాజీ, తదితరులు పాల్గొన్నారు.

మూసివేసి ఉన్న దుకాణాలు, తనిఖీలు చేస్తున్న అధికారులు

అధికారుల రాక.. బంగారం షాపుల మూత

ప్రజాశక్తి - కారెంపూడి

మండల కేంద్రమైన కారంపూడిలోని బంగారం దుకాణాల్లో తునిఖల కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ జిల్లా అధికారి ఎన్.అల్లూరయ్య ఆధ్వర్యంలో అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. జయ సాయి జ్యువెలరీ మార్ట్, వాసవి జ్యువెలరీ మార్ట్ షాప్‌లలో తనిఖీ చేయగా కొలతల్లో వ్యత్యాసాన్ని గమనించామని, ఆయా షాపులపై కేసులు నమోదు చేశామని అల్లూరయ్య తెలిపారు. అయితే తాము వచ్చిన సమాచారాన్ని తెలుసుకుని కొందరు దుకాణాలు మూసేసి వెళ్లారని, అన్ని దుకాణాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.

పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రైల్వే స్టేషన్ రోడ్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక నడికుడి రైల్వేస్టేషన్ రోడ్ పనులు నగర పంచాయతీ చైర్మన్ కె.సుబ్బమ్మ సాంబయ్య సోమవారం ప్రారంభించారు. రోడ్డు విస్తరణ క్రమంలో వ్యాపారులకు ఇబ్బందులు రాకుండా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీవిద్య, 11, 14 గురువులు, షరీఫ్, నాయకులు ఖాదర్ మస్తాన్, జాని పాల్గొన్నారు.

బాధితునికి సాయం అందిస్తున్న జాన్‌సైదా

లివర్ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

లివర్ వ్యాధితో బాధపడుతున్న షేక్ జిలానీకి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందించారు. పట్టణంలోని 14వ వార్డు రహమత్ నగర్‌కు చెందిన షేక్ జిలాని కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతున్నాడని తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లిన జాన్‌సైదా నగదును అందించారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జె.సుబ్బారావు, పోత వరం సర్పంచ్ బాషా, కరిముల్లా, ఎం.శేషిరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని కేసనపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట సోమవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఎన్.రామకోటయ్య, లక్ష్మీనారాయణ, బ్రహ్మం, బద్రి, ఎ.శీను పాల్గొన్నారు.

యడ్లపాడు జెడ్‌పి పాఠశాలలో ఇంటర్

ఏడుగురు జూనియర్ లెక్చరర్ల నియామకం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులో జెడ్‌పి పాఠశాలలో ఈ ఏడాది నుండి ఇంటర్ విద్యనూ అందించనున్నట్లు మండల విద్యాధికారి ఐ.ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. కాలేజీ నిర్వహణలో భాగంగా ఇప్పటికే తెలుగు, ఇంగ్లీష్, మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, జువాలజీ తదితర సబ్జెక్టులకు ఏడుగురు జూనియర్ లెక్చలర్లను కేటాయించారని, వారు సోమవారమే విధుల్లో చేరారని తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే చేరాలని హెచ్‌ఎం జి.శివపార్వతి కోరారు.

అడుక్కోవద్దు.. పని చేసుకోండి..

- మీ పిల్లల్ని బడుల్లో చేర్పిస్తాం..
- మళ్లీ భిక్షాటన చేస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-నరసరావుపేట

చిన్నారులను ఆసరాగా చేసుకొని భిక్షాటన చేస్తున్న పలువురు మహిళలను జిల్లా బాలల పరిరక్షణ శాఖ, ఎన్జీవో ప్రతినిధులు కలసి సోమవారం అదుపులోకి తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన డ్రైవ్‌లో పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ మరికొన్ని ప్రాంతాల్లో పర్యటించి చిన్నపిల్లలను అడ్డుపెట్టుకుని భిక్షాటన చేస్తున్న వారిని కలెక్టరేట్‌కు తరలించారు. వీరిలో నలుగురు మహిళలు, ఆరుగురు పిల్లలు ఉన్నారు. వారి వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నదీ, లేనిదీ ఆరాతీశారు. భిక్షాటన చేస్తున్న వారికి కలెక్టర్ ఎల్.శివశంకర్ కౌన్సెలింగ్ ఇచ్చారు. చిన్నపిల్లలు అడ్డుపెట్టుకొని వారి ద్వారా భిక్షాటన సరికాదని హితవు పలికారు. పద్ధతి మార్చుకోవాలని, పిల్లల్ని పాఠశాలల్లో తాము చేర్పిస్తామని చెప్పారు. భిక్షాటనను విరమించి ఏదోఒక పని చేసుకోవాలని సూచించారు. భిక్షాటన చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి బి.విజయ్ కుమార్, న్యాయ పరిరక్షణ అధికారి బి.హాశాంతి, ఎహెచ్‌టియుసిహెచ్ అల్లురెడ్డి దీనమ్మ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ జి.శంకర్రావు, లిటిల్ హార్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, చైల్డ్ లైన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తున్న వారితో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

2024 మళ్లీ అధికారంలోకి వైసిపి : స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి - వినుకొండ

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ (జెజెఎం) పథకం ద్వారా ప్రతి ఇంటికీ త్రాగునీటి కుళాయిలు వస్తున్నాయని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీశైలం వెళ్లి వస్తున్న ఆయనకు వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక వైసిపి కార్యాలయానికి వెళ్లిన స్పీకర్ మీడియాతో మాట్లాడారు. 2024 ఎన్నికల్లో వైసిపి తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు గందరగోళ సృష్టించడం సరికాదని, హుందాగా వ్యవహరించాలని అన్నారు. ప్రజా సమస్యలపై కేంద్రీకరించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఆరుసార్లు గెలిచానని, జైపాల్‌రెడ్డి, రోశయ్య లాంటి సీనియర్ నేతలు అసెంబ్లీ సభలో ప్రజా సమస్యలపై ప్రస్తావిస్తుంటే చర్చ ఎంతో ఆసక్తిగా ఉండేదని చెప్పారు. వినుకొండలో రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వినుకొండలో మసీదు మాన్యం భూములను పరిరక్షిస్తామని, ఆక్రమణలు తొలగిస్తామని అన్నారు. గతంలో కొందరు నేతలు ముస్లిం పెద్దల నుండి మసీదు మన్యం భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని, వీటికి సంబంధించిన ఆధారాలు ప్రజల ముందు పెడతామని చెప్పారు.

విలేకర్లతో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

రుణం పొందేందుకు వికలాంగునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నరసరావుపేట

స్వశక్తితో కుటుంబాన్ని పోషించుకుంటూ, మరికొందరికి ఉపాధి చూపించాలనే సంకల్పంతో చిన్నతరహా పరిశ్రమ ఏర్పాటు కోసం సాయం కోరిన వికలాంగునికి రూ.40 వేల వ్యక్తిగత ఆర్థికసాయాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సోమవారం అందించారు. వినుకొండ మండలం ఏనుగుపాలేనికి చెందిన వికలాంగుడు గుడిపూడి అంకారావు పిఎంఇజిపి (ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్) ద్వారా రూ.10 లక్షల రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ పథకం రుణం పొందేందుకు సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రుణం అందించేందుకు అంగీకరించారు. ఈ పథకంలో లబ్ధిదారుల వాటా 5 శాతం బ్యాంకులో నగదు జమ చేయాల్సి ఉండగా, అంకారావు వద్ద రూ.10 వేలు మాత్రమే ఉన్నాయని, తన ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో, జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వివరించారు. దీంతో మిగతా మొత్తాన్ని సమకూర్చిన కలెక్టర్ సోమవారం అందించారు. లబ్ధిదారుడు 'చిప్స్ మ్యానుఫ్యాక్చరింగ్' యూనిట్ ఏర్పాటుకు సహకరించాలని అధికారులను ఆదేశించారు.

ఆర్థిక సాయం అందిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

ఇకెవైసి అయిన రైతులకే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి

ప్రజాశక్తి-నాదెండ్ల

14 విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పొందాలంటే రైతులు ఇకెవైసిని తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళి చెప్పారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ, నాదెండ్ల మండలంలోని సాతులూరులో ఇకెవైసి తీరును ఆయన సోమవారం పరిశీలించారు. ఇందుకోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవోలు మస్తానమ్మ, హరిప్రసాద్, ఎఇఒ బ్రహ్మయ్య, కోటిరెడ్డి, పి.రామారావు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కుళాయి ద్వారా వస్తున్న నీటిని చూపుతున్న స్థానికులు

కమిషనరూ.. మీరైతే తాగుతారా ఈ నీరు..

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కమిషనరు గారూ.. ఈ నీటిని ఒకసారి చూడండి.. మీరైతే వీటిని తాగుతారా? అని 38వ వార్డు కౌన్సిలర్ జె.సుజాత ప్రశ్నించారు. వార్డు పరిధి కొండ్రుపాడులో తాగునీటిని సోమవారం పరిశీలించిన ఆమె అనంతరం టిడిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గతంలో గ్రామంగా ఉండి మున్సిపాల్టీలో విలీనమైన ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఈ విషాయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు గతంలో స్థానిక చెరువు నుండి తాగునీరు సరఫరా అయ్యేవని, ప్రస్తుతం ఆ చెరువు లేదని, కుళాయి ద్వారా నీరు సరఫరా అవుతున్నా అవి వాసన వస్తున్నాయని, దీనిపై మున్సిపాల్టీ సత్వరమే స్పందించాలని కోరారు.

పాత రైలునే ఎక్కువ బోగీలతో నడపండి : కాంగ్రెస్

ప్రజాశక్తి - మాచర్ల : మాచర్ల నుండి బయలుదేరే, మాచర్లకు వచ్చే డెమో రైలులో ప్రజలకు కనీస సౌకర్యాలు లేవని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ వై.రామచంద్రారెడ్డి విమర్శించారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం నడుస్తున్న రైలులో ప్రయాణికుల బాధలు దారుణంగా ఉన్నాయని, ప్రయాణ సమయంలో గర్భిణులు, వృద్ధులు, బాలింతలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. రైల్వే అధికారులు తక్షణం వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి డెమో రైలు స్థానంలో మరుగుదొడ్ల సౌకర్యం ఉన్న పాత రైలును ఎక్కువ బోగీలతో నడపాలని కోరారు. తిరుగు ప్రయాణంలో కొన్ని రైలు సర్వీసులు నడికుడి, పిడుగురాళ్లలో ఆగటం లేదని, దీనిపైనా అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. సామాన్యులు ఎక్కువగా ప్రయాణించే రైలు సర్వీసులపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలే కూడా స్పందించాలన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీని విజయవంతం చేయాలి

కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ నెల 26వ తేదీన తుళ్లూరు మండలం వెంకటపాలెంలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై సోమవారం మధ్యాహ్నం తాడేపల్లి - యం టియంసి కార్యాలయంలో కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ సంపత్ కుమార్, శాసనమండలి సభ్యులు తలశిల రఘురామ్, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ అలీం బాషా, అడిషనల్ ఎస్పీ అనిల్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ల స్థలాల పథకానికి సంబంధించి గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల లబ్ధిదారులకు సిఆర్‌డిఎ పరిధిలో ఏర్పాటు చేసిన లే అవుట్లలో తుళ్లూరు మండలం వెంకటపాలెం బహిరంగ సభలో ఈ నెల 26వ తేదీన ఇంటి పట్టాల పంపిణీ చేయనున్నారన్నారు. సీఎం రోడ్డు మార్గాన వెంకటపాలెం సభాస్థలికి చేరుకుంటారని, రెండు జిల్లాల నుంచి లబ్ధిదారులు భారీ సంఖ్యలో హాజరుకానున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. లబ్ధిదారులకు అల్పాహారం, స్నాక్స్, తాగునీరు సరిపడా అందించాలన్నారు. అవసరమైన చోట్ల రోడ్ల మరమ్మత్తులు చేయాలని అందులో భాగంగా జంగిల్ క్లియరెన్స్ పారిశుధ్య పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు మొబైల్ టాయిలెట్స్ తోపాటు వాహనాల పార్కింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. సీఎం పర్యటన ఏర్పాటుకు సంబంధించి అధికారులకు కేటాయించిన విధులను తప్పకుండా పాటించాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ భారీ సంఖ్యలో లబ్ధిదారులతో పాటు వారి సహాయకులు కూడా పాల్గొనే అవకాశం ఉన్నందున తగిన విధంగా ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులు సభాస్థలికి చేరుకునే రూట్లు జామ్ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్‌ను సజావుగా ఏర్పాటు చేయడంతో పాటు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తాగునీటి ప్యాకెట్లను విరివిరిగా అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయవాడ సబ్ కలెక్టర్ అజిత్ సింగ్ , గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్ రెడ్డి, యంటియంసి కమిషనర్ శారదా దేవి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ షేక్ కరీం, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ గని, డిపిఓ కేశవరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఎం వాణి పాల్గొన్నారు.

నిడమర్రు ఘటనలో
క్షతగాత్రులకు సిఆర్‌డిఎ సాయం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో గాలివాన బీభత్సానికి షెడ్డు కూలి గాయపడిన సిబ్బంది, కార్మికులకు సీఆర్డీఏ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఈ మేరకు సీఆర్డీఏ కమిషనరు వివేక్ యాదవ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిడమర్రు ఘటనలో మొత్తం 31 మంది గాయపడగా, వారికి మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామన్నారు. వీరిలో ఇప్పటికే చాలా మంది డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లారని పేర్కొన్నారు. సీఆర్డీఏ సామాజిక విభాగం అధికారులు బాధితుల నివాసాలకు వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించారని, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 వేలు, మధ్యస్తంగా గాయపడిన వారికి రూ.7,500, ఎక్కువగా గాయపడిన వారికి రూ.పది వేల చొప్పున ఆర్థికసాయాన్ని అందిస్తున్నట్టు తెలిపారు.

శాస్త్రీయ దృక్పథం అలవరచుకోండి

ప్రజాశక్తి-తెనాలి

సమాజంలో నెలకొన్న మూఢ నమ్మకాలను తిప్పికొట్టి, శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవరచుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధి వల్లభాపురం ప్రసాద్ చెప్పారు. స్థానిక నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులు నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. విద్యార్థుల వద్ద మ్యాజిక్ షో ప్రదర్శించారు. మ్యాజిక్ మర్మాన్ని విద్యార్థులకు వివరించి చెప్పడమే కాకుండా వారితోనూ మ్యాజిక్ చేయించారు. శిబిరంలో విద్యార్థులకు పేపర్‌తో పూలు, చిన్న చిన్న ఆట వస్తువులు తయారు చేయడాన్నీ నేర్పించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు అహ్మద్ హుస్సేన్ విద్యార్థులకు దేశభక్తి గేయాలను నేర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, సిబ్బంది లావణ్య పాల్గొన్నారు.



సినీ కళాకారుడు వినయ్‌కుమార్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో సోమవారం ఎన్టీఆర్ నటించిన 'మనుషుల్లో దేవుడు' చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శతాబ్ది ఉత్సవాల్లో రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పౌరాణిక నాటక టీవీ సినీ కళాకారుడు తెనాలి వినయ్ కుమార్ ను నాయకులు గంటా రవికిరణ్ చౌదరి, చలువాది శివప్రసాద్, గరికపాటి సుబ్బారావు, తెనాలి సునీత, గంజి ప్రసాద్ ఎన్టీఆర్ జ్ఞాపికను అందించి సత్కరించారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పొన్నూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చౌక్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పొన్నూరు తాలూకా యూనిట్ రిలే నిరాహార దీక్షలను సోమవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా, ట్రెజరర్ ఎస్ఎస్ఎస్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సయ్యద్ చాంద్ బాషా మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలకు చట్టబద్ధత లేకపోవడం వలన ఉద్యోగులు చాలా నష్టపోయారని అన్నారు. ధర్నాలు ప్రసంగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలాగే కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ చేయాలని, 25.11. 2. 1993 ముందు నియమింపబడిన ఎన్ఎంఆర్‌లను రెగ్యులర్ చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన వేతనం కల్పించాలని ప్రధానమైనటువంటి డిమాండ్ల పై చర్చింరాఉ. పొన్నూరు తాలూకా అధ్యక్షులు హరిబాబు కార్యదర్శి గణేష్ పొన్నూరు తాలూకా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పొన్నూరు తాలూకా యూనిట్

కొల్లిపరలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు

ప్రజాశక్తి-కొల్లిపర

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యునిట్ అధ్యక్షులు అందబాల చంద్రమౌళి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగుల డిమాండ్లతో కూడిన గోడపత్రికను ఎంపిడిఓ పి.శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి ఒపిఎస్ ను అమలు చేయాలని ప్రతి నెల 1వ తేదీ జీతాలు చెల్లించేలా చట్టం తేవాలని, డీఎస్సీ ద్వారా నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్ల సాధనకు రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి భీమవరపు మధుసూదన్‌రెడ్డి , ఉపాధ్యక్షులు దమ్ము ఆశీర్వాదమ్మ,యువోపిఆర్డి సమతా వాణి, సంగేపు శ్రీనివాసరావు శాస్త్రి పాల్గొన్నారు

ప్రజాశక్తి -ఫిరంగిపురం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఫిరంగిపురం తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఫిరంగిపురు తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు మురళి విచ్చేశారు. ఫిరంగిపురం తాలూకా అధ్యక్షులుగా టి.రాజబాబు, కార్యదర్శి షేక్ అలి ట్రెజర్ లూర్దరాజు, సహా అధ్యక్షులు కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు టి.హేమవత , శౌరిజోజి, సంయుక్త కార్యదర్శిగా అరుణభారతి సూర్యనారాయణ.టి.ప్రకాష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సత్కరించారు.

విధి నిర్వహణలో ఉన్న వెల్ఫేర్ సెక్రటరి గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

గుమ్మడి చంద్రశేఖర్

కార్పొరేషన్ పరిధి పెదవడ్లపూడి మూడవ సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ గుమ్మడి చంద్ర శేఖర్ (37) విధినిర్వహణలో ఉండగా గుండెపోటుకు గురై హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య, కుమార్తె కలరు. ప్రతిరోజు మాదిరి సోమవారం ఉదయం 10 గంటలకు విధి నిర్వహణ నిమిత్తం సచివాలయానికి హాజరయ్యారు. ఈనెల 26న తుళ్లూరు మండలం వెంకటపాలెంలో జరిగే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులను ఆహ్వానించాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి సచివాలయం నుంచి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లేందుకు బయలుదేరారు. ఇంతలో ఒక్కసారిగా గుండెపోటుకు గురై రోడ్డుపైనే కుప్పకూలిపోయాడు. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని 108 అంబులెన్స్ లో చినకాకాని ఎన్నారై ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు నిర్ధారించారు. చంద్రశేఖర్ భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామం పెదకూరపాడుకు తరలించారు. ఎన్నారై వద్ద చంద్ర శేఖర్ భౌతికకాయాన్ని గ్రామ, వార్డు సచివాలయ శాఖ సిబ్బంది, మండల రెవెన్యూ అధికారులు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పారిశుధ్య కార్మికుడికి పరామర్శ

ప్రజాశక్తి-మంగళగిరి

ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పారిశుధ్య కార్మికులు పి కొండమ్మ, కే నాగరాజులను సోమవారం పరామర్శిస్తున్న రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నేతలు కలిసి పరామర్శించారు. ఎయిమ్స్ హాస్పిటల్ లో ఉన్న ఇరువురు రాజధాని పారిశుధ్య కార్మికుల్ని సోమవారం నాడు రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, అధ్యక్షులు చెరుకూరి సుశీల, సంఘ నాయకురాలు ఎల్ సుఖవేణి హాస్పిటల్ లో పరామర్శించారు. 20వ తేదీ నిడమర్రు లో సెంటు స్థలం లేఔట్ లో పనిచేస్తూ టెంటు కూలి ఇనుప పైపులు మీద పడి 30 మంది గాయపడగా వీరిలో ఇరువురు పారిశుధ్య కార్మికుల కు తీవ్ర గాయాలు కావడంతో వీరిని ఎయిమ్స్ హాస్పటల్లోని ఐసీయూలోకి తరలించి వైద్య చికిత్స చేస్తున్నారు. వీరికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి, త్వరగా కోలుకునే విధంగా చూడాలని వారు కోరారు.

రిక్షా బండి పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

పట్టణంలోని రత్నాల చెరువుకు చెందిన షేక్ జానీ ఫ్లాట్‌ఫామ్ రిక్షా తొక్కుతూ జీవన సాగిస్తున్నారు. సొంత రిక్షా బండి లేకపోవడంతో టిడిపి నేత నారా లోకేష్ కు దంఖాస్తు చేసుకున్నాడు. దీనిపై స్పందించిన లోకేష్, మంగళగిరి టిడిపి నాయకులతో అతనికి రిక్షా బండిని సోమవారం పంపిణీ చేయించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో తెలుగుదేశం గ్రామ కార్యాలయాన్ని తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు సోమవారం ప్రారంభించారు. గ్రామంలోని మసీదు సెంటర్ వద్ద ప్రారంభమైన టిడిపి కార్యాలయానికి పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ టిడిపి అభివృద్ధి కోసం కార్యకర్తలు నాయకులు శక్తి వంచన లేకుండా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రమణ్యం, తెలుగు యువత మండల నాయకులు ఎస్ కే నాగూర్ వలి, టిడిపి తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బి.కృష్ణ వందన, వాణి, చావల సురేష్, వడ్డేశ్వరం అబ్రహం, షేక్ ఇమాంస, కామినేని సాంబశివరావు, పటాన్ అజీద్ ఖాన్, పాల్గొన్నారు.

పట్టాల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు వైసిపి కార్యాలయంలో పొన్నూరు పట్టణ మీడియా సంక్షేమ సంఘ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను సోమవారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నివేశనా స్థలాల పట్టాల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నివేశ స్థలాల పట్టాలను అందిస్తానని హామీ ఇచ్చారు.

తల్లిదండ్రులను బయటకు నెట్టిన కుమారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తమకు ఆస్తి ఇవ్వాలని తమ కుమార్లు తమను ఇంటి నుంచి గెంటివేయగా తాము ఒక పోరంబోకు స్థలంలో పూరిపాకలో ఉంటున్నామని దుగ్గిరాల మండలం ఈమనికి చెందిన వృద్ధ దంపతులు సోమవారం స్పందనలో జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. తమ కుమారులలో ఒకరు నల్లపాడు పోలీసు కానిస్టేబుల్ రామకష్ణ అని అతను పలుకుబడితో తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. రామకృష్ణ, రెండో కుమార్డు మల్లిఖార్జునరావుపై ఫిర్యాదు చేశారు. రామకృష్ణ ఉద్యోగం కోసం అప్పులు చేశామని ఈ అప్పులు తీర్చేందుకు ఒక స్థలాన్ని విక్రయించేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నారని తెలిపారు. ఇంటిలోని తమ సామానులు , వస్తువులు బయట పడేసి ఇంటి నుంచి ఆరుబయట నెట్టటంతో నడిరోడ్డులో ఉన్నామని తండ్రి గండికోట శ్రీనివాసరావు తెలిపారు. ఇద్దరు కొడుకుల బారి నుంచి తమను కాపాడాలని తల్లి ద్రండ్రులు గుల్లకమ్మ శ్రీనివాస్ రావు, తల్లి గులకమ్మ విలపించారు. గతంలో ఫిర్యాదు చేసినా కానిస్టేబుల్ రామకృష్ణ తన అధికారంతో మేనేజ్ చేశారని తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు.



సత్తెనపల్లిలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పిడుగురాళ్లలో గ్రంథాలయ ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పిడుగురాళ్ల పట్నంలో గ్రంథాలయం నిర్మాణం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. సోమవారం సత్తెనపల్లి వచ్చిన కెఎస్ లక్ష్మణరావుకు పల్నాడు జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు గ్రంథాలయ ఏర్పాటు విషయమై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు కోట సాయికుమార్ మాట్లాడుతు 1953 నుండి పిడుగురాళ్లలో గ్రంథాలయం అద్దె భవనంలో నడుస్తుందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని సానుకూలంగా స్పందించిన ఆయన 10 సెంట్లు స్థలం ఆర్టీసీ బస్టాండ వెనుక సర్వే నంబర్ 202లో కేటాయించారని తెలిపారు. గ్రంథాలయ నిర్మాణానికి గ్రంథాలయ సంస్థ కూడా ఒప్పుకుందని, కానీ ఆర్‌టిసీ డిపోమేనేజర్ అభ్యంతరం తెలుపుతున్నాడని చెప్పారు. కావున ఈవిషయాన్ని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పల్నాడు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని లక్ష్మణరావును విద్యార్థులు కోరారు. కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కొద్ది రోజుల్లోనే పరిష్కారం చేద్దామని విద్యార్థులకు చెప్పారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షురాలు నవిత, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

తక్షశిల ఐఎఎస్ అకాడమీతో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఒప్పందం

ప్రజాశక్తి-ఎన్‌యు

యూపీఎస్సీ, ఐఎఎస్, ఐపీఎస్ లతో పాటు ఇతర పోటీ పరీక్షల కోసం విద్యార్థులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో ప్రారంభమైంది. ఈ మేరకు యూనివర్శిటీ వీసీ ఆచార్య పి. రాజశేఖర్ తక్షశిల ఐఎఎస్ అకాడమీతో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. "యూపీపీఎస్సీ సివిల్ సాధించాలనుకునే వారికి , పోటీ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే వారి కోసం ఇంటిగ్రేటెడ్ బీఏ, ఎం.ఎ పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభం చేసినట్లు ఆచార్య పి. రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ ఎంఎ, బీఏ కోర్సుల్లో ముఖ్యంగా పబ్లిక్ పాలసీ, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఎకనామిక్స్, హిస్టరీ లాంటి సబ్జెక్టులపై పట్టు వచ్చేలా అపార అనుభవం ఉన్న సిబ్బంది భోదిస్తారని తెలిపారు. సివిల్ సర్వెంట్లుగా మారితే యూనివర్శిటీకి మంచి పేరు వస్తుందని విద్యార్థులు కూడా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తక్షశిల ఐఎఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి.ఎస్.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ ఈ విశిష్టమైన కార్యక్రమాన్ని ప్రారంభిం చేందుకు సహకరించడం ఆనంద ంగా ఉందని విశ్వవిద్యాలయంతో చేసుకున్న ఒప్పందంతో సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు విద్యార్థు లకు మంచి అవకాశం దొరికినట్లు అవుతుందని తెలిపారు. సివిల్స్ ఔత్సాహికులకు వారి లక్ష్యాలను సాధించడానికి తక్షశిల మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. అంతేగాకుండా పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటే వారికి కూడా ప్రోత్సాహకాలు అందిస్తామని" అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాద్ మూర్తి పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

కలెక్టర్ స్పందనకు 165 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 165 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా, గుణాత్మకంగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్ బాబు, డిఈఓ శైలజ, పంచాయతీ రాజ్ ఎస్.ఇ గుర్రం బ్రహ్మయ్య, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్.ఇ నిర్మలా జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తదితరులు

నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయం

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ, సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను గుర్తించి, వారి గుర్తింపు రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు స్పందనలో అర్జీ అందచేశారు. జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు కాకుండా, వారు సొంత సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు విక్రయిస్తున్నారని, తల్లిదండ్రుల వద్ద వేల రూపాయాలు వసూలు చేస్తున్నారని తెలిపారు. అలాగే నగరంలో గుర్తింపు లేకపోయినా ఏళ్ల తరబడి పాఠశాలలు నిర్వహిస్తున్నారని, అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో అజయ్‌కుమార్, సాయి తదితరులున్నారు.

జర్నలిస్టులపై దాడులు అరికట్టేందుకు చట్టం తేవాలి

జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తేవాలని ఎపియుడబ్ల్యూజె నాయకులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అనంతరం స్పందనలో అర్జీ అందజేశారు. నాయకులు మాట్లాడుతూ వాట్సాప్‌లో వచ్చిన ఒక జిఒను తెలుగులో అనువాదం గురించి, శివప్రసాదరావు, శ్రీను అనే విలేకరులపై ఎపి సిఐడి కేసులు పెట్టిం దన్నారు. హైదరాబాద్ సిబిఐ కోర్టు వద్ద విధి నిర్వహణలో ఉన్న మీడియా సిబ్బందిపై ఎంపి అవినాష్‌రెడ్డి అనుచరులు దాడులు చేశారన్నారు.

ఈ నేపథ్యంలో జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. అలాగే జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.

జిఎంసి స్పందనకు 46 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్నకు చెబుదాం, స్పందనకు అందే ఫిర్యాదులను విభాగాధిపతులే నేరుగా పరిశీ లించి పరిష్కరించాలని, ఏ ఒక్క ఫిర్యాదు పునరావృతం కాకుండా శాశ్వత ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం జిఎంసి కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. కమిషనర్ తొలుత జగనన్నకు చెబుదాం, స్పందన పోర్టల్, ఇఆర్‌సి, వాట్సాప్ కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదులపై అధికారులతో, సంబంధిత సిబ్బందితో సమీక్షిం చారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజినీరింగ్ విభాగం 14, రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగం 6, ఉపా సెల్ విభాగంకి సంబధించి 1, అకౌంట్స్ విభాగం సంబంధించి 2, పరిపాలన విభాగానికి సంబందించి 1, మొత్తం 46 అర్జీలు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, ఏడిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

స్పందనకు 7 అర్జీలు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 7 అర్జీలు అందినట్లు మండల తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు. అందులో ఒకటి డొంక సర్వే, రెండు వెబ్ లాండ్ లో భూమి నమోదు, మూడు వ్యవసాయ భూమికి సంబంధించిన డొంక సర్వే, ఈ పాస్ బుక్, అడంగల్ వన్ బి, జర్నలిస్టులకు నివేశస్థలానికి కొరకు, సర్వేలో తప్పులు సరి చేయడం మొత్తం 7 అర్జీలు అందినట్లు తెలిపారు వీటిని త్వరిత గతిన పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు.

రజకుల చెరువు స్థలం ఆక్రమణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాటికొండ మండలం నిడుముక్కల గ్రామంలో రజకుల వత్తి చెరువును అగ్రకులాల వారు ఆక్రమించి తమపై దౌర్జన్యం చేస్తున్నారని పలువురు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో అగ్రవర్ణాలు చెరువును కబ్జా చేసేందుకు ప్రయత్నించారని దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వారు జెసికి వివరించారు. చెరువును రజకులకు ఇప్పించాలని రజకుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.రాష్ట్ర రజకజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు ,జిల్లా నాయకులు వట్టికూటి సాంబయ్య ,నిడుముక్కల గ్రామ రజక జనసేవ సంఘం అధ్యక్షులు ,పి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు ,టి శ్రీనివాస్ రావు ,టి సుజాత పాల్గొన్నారు.

కెఎల్‌యులో ముగిసిన జాతీయస్థాయి పోటీలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

నటరాజ నాట్యాలయం, న్యూ మాంగ్స్ కుంగ్ ఫూ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్వర్యంలో కెఎల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ స్థాయి శాస్త్రీయ, జానపద నత్య, కుంగ్ ఫూ పోటీలు సోమవారం తో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఎపి ఇంటిలిజెన్స్ ఎస్పి సరిత ఐపిఎస్. ముఖ్య అతిథిగా హాజరయి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. దక్షిణ భారత దేశంలో ఉన్న అన్ని రకాల యుద్ధ కళలు (మార్షల్ ఆర్ట్స్) నాట్య మయూరి, నాట్య భగీరథ, భరతనాట్యం, కూచిపూడి, కథకళి వంటి వివిద శాస్త్రీయ, జానపద నత్యంతో పాటు యుద్ధ కళలను ప్రదర్శించి అత్యంత ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానాన్ని వి.వన్షిక, ఎం.ఉజ్వల సొంతం చేసుకోగా ఎం.మోక్షా, ఐ.రువాన్స్, ఎం.అక్షర ద్వితీయ స్థానంలో నిలిచారు. జూనియర్ విబాగంలో ప్రథమ స్థానాన్ని ఎం.మోక్షిత్, జె.యశ్వంత్ సాధించగా, వి.లోచనా, పి.భూషణ్ ద్వితీయ స్థానంలో, అజయ్ తృతీయ స్థానంలో నిలిచారు. సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో విచరణ్ వెంకట్, ద్వితీయ స్థానంలో ప్రవీణ్ నిలిచారు. కెఎల్ యులోని న్యూ సెమినార్ హాలులో రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలకు సుమారు ఐదు వందల మంది కళాకారులు నత్య పోటీలలో, కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో సుమారు రెండు వందల మంది పాల్గొన్నారని కెఎల్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంక్షేమ విబాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా విశాఖకు చెందిన ప్రబాకర్, హైదరాబాదుకు చెందిన పోతిని శ్రీనివాసరావు, గుమ్మళ్ల ప్రభాకరరావులు వ్యవహరించగా నిర్వాహకులు కెఎల్ యు చైర్మన్ కోనేరు సత్యన్నారాయణ, విశ్రాంత ఎస్పి సిహెచ్.చక్రపాణి, ఎం.ఎన్.రవికుమార్, కె.రాజశిఖామణి, జి.వివిఎన్.ఆర్.ప్రసాద్, నందిఅవార్డు గ్రహీత ఎన్.రాజ్ కుమార్, మువ్వగోపాల ఆర్ట్స్ అకాడెమీ కళ్యాణ్ పాల్గొన్నగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రోఫెసర్ వైస్ చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విబాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, ఎపి మహిళా కుంగ్ ఫూ ఇన్ స్ట్రక్టర్ జి.సరస్వతి రాఘవలు కళాకారులను అభినందించారు.